తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము

గౌరవనీయ ప్రధానన్యాయమూర్తి శ్రీ రాఘవేంద్ర సింగ్ చౌహాన్

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. ఏ. అభిషేక్ రెడ్డి

ఎఫ్.సి.ఏ 273/2015 లోని ఐ.ఏ.నెం.లు 1,2,మరియు 3/2020

తేదీ: 09.01.2020

**మధ్య:**

**అప్పసాని శ్రీ లక్ష్మి @ కొరకుంట్ల శ్రీ లక్ష్మి ........ అప్పీలుదారుడు**

**మరియు**

**అప్పసాని సందీప్ @ నాను ... ప్రతివాది**

**అప్పీలుదారు తరపు న్యాయవాది : శ్రీ ప్రదీప్ కుమార్. ఎస్**

**ప్రతివాది తరపు న్యాయవాది : శ్రీమతి దీపిక గద్దె**

**కోర్టు ఉత్తర్వులు ఈ క్రింది విధముగా యున్నవి.**

ఉమ్మడి తీర్పు :( గౌరవ ప్రధాన న్యాయమూర్తి శ్రీ రాఘవేంద్ర సింగ్ చౌహాన్ చే చెప్పబడినది )

శ్రీమతి అప్పసాని శ్రీ లక్ష్మి@ కొరకుంట్ల శ్రీ లక్ష్మి అప్పీలుదారు మరియు శ్రీ అప్పసాని సందీప్@నాను ప్రతివాది ఈ కోర్టు ముందు హాజరైనారు. వారి గుర్తింపు నిరూపించుకొనుటకు వారి

యొక్క ఆధార్ కార్డులను సమర్పించినారు.వారి యొక్క న్యాయవాదులచే కూడా వారు గుర్తించబడినారు.

హైదరాబాద్, జూబ్లీ హిల్స్ కారు బాంబు పేలుడు కేసు విచారణ-మరియు అదనపు కుటుంబ న్యాయస్థానము యొక్క, అదనపు మెట్రోపాలిటన్ సెషన్సు న్యాయమూర్తి, హెచ్ .ఎం.ఓ.పి.నెం.1245/2014లో జారీ చేసిన తేది. 03-09-2015,తీర్పు మరియు డిక్రీ ద్వారా గౌరవ న్యాయమూర్తి, ప్రతివాది- భర్తకు అనుకూలముగా విడాకుల మంజూరు చేసియున్న, దానిని అప్పీలుదారు- భార్య సవాలు చేసియుండెను.

ప్రస్తుత అప్పీలు పెండింగులో ఉండగా, కక్షిదారుల రాజీకి వచ్చియున్నారు మరియు హిందూ వివాహ చట్టము, 1955, సెక్షన్ 13-బి (క్లుప్తంగా చట్టము) క్రింద, పరస్పర ఆమోదము ద్వారా, వారు విడాకులు కోరుటకు అంగీకరించినారు.ఐ.ఏ.నెం.2/2020 ద్వారా రాజీ షరతులను కోర్టు సమక్షమునకు సమర్పించియున్నారు.వాటిని రికార్డులోనికి తీసుకొనవలెను.సదరు రాజీ నిబంధనలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

"1. గౌరవ ఉన్నత న్యాయస్థానము,హైదరాబాద్ నందలి ఎఫ్.సి.ఏ. నెం.273/2015లో, పరస్పర అంగీకారముతో విడాకులు పొందుటకు, ఒక రాజీ దరఖాస్తు దాఖలు చేయుటకు లేక కుటుంబ పరిష్కార షరతుల ప్రకారము పరస్పర విడాకులు దరఖాస్తు వేయుటకు మొదటి అర్జీదారుడు మరియు ప్రతివాదులు ద్వారా అంగీకరించబడినది మరియు ఏ కోర్టులో నైనా పెండింగులో వారి మధ్య ఉన్న అన్ని కేసులను ఉపసంహరించు కొనుటకు కూడా అంగీకరించినారు.

2. అర్జీదారునికి చెందు సంపూర్ణ మరియు అంతిమ పరిష్కారము మరియు శాశ్వత భరణము నిమిత్తము, తాను ఆంధ్రప్రదేశ్, కృష్ణ జిల్లాకు చెందియున్న ఇబ్రహీమ్ పట్నములో ఉన్న రెండు ఇంటి స్థలము లైనటు వంటి ఒకొక్కటి 175 చదరపు గజము కొలతలున్న సర్వే నెం.142/1లోని రెండు ప్లాటు నెంబర్లు.లు 105 మరియు 106లను బదిలీ చేయుటకు ప్రతివాది అంగీకరించెను,దానికి అర్జీదారు ఒప్పుకొనెను మరియు సహకరించుటకు,మరియు రాజీ దరఖాస్తుల పైసంతకము చేయుటకు అంగీకరించెను మరియు వాటినే హైకోర్టులో దాఖలు చేయవలెను.

అంతేకాకుండా ప్రతివాది, ఆయన కుంటుంబ సభ్యులపై కేసులను ఏ న్యాయస్థానములో ఉన్న వాటిని ఉపసంహరించుటకు లేక ముగించుటకు అర్జీదారు-1 అంగీకారము తెలిపెను మరియు, ఏ కోర్టులు ఉన్నవైనా అట్టి అన్నీ కేసుల ముగింపు తర్వాత, ధృవీకృతమైన/ ప్రత్యేక పవర్ ఆఫ్ ఎటార్నీ కల్గియున్న శ్రీ ఎస్.వి సుధాకర్ రావు గారికి, మొదటి అర్జీదారు పక్షములో, ఇంటి స్థలములను రిజిస్ట్రరు చేయవలెను.

3. ఎఫ్.సి.ఏ.నెం. 273/2015లో ఉమ్మడి అఫిడవిట్లు దాఖలు చెయుటకు, లేక ఎఫ్.సి.ఏ లో మరియు ఇతర పెండింగు కేసులో అవసరమైన దరఖాస్తులు వేయవల్సియున్నట్లయితే, ప్రస్తుత అర్జీదారు-1 మరియు ప్రతివాదులు,సంతకము చేసియున్న అవగాహన పత్రము(ఎం.ఓ.యూ) ప్రతితో పాటుగా వేయుటకు అర్జీదారుడు-1, మరియు ప్రతివాది అంగీకరించినారు.
4. అర్జీదారునకు చెందిన బంగారము మరియు ఆభరణములు మరియు అన్ని ఆమెకు చెందిన వస్తువులు, ఇంతకు ముందుగానే ఆమె తీసుకున్నది మరియు అర్జీదారు-1కి చెందిన ఏ వస్తువులు ప్రతివాది స్వాధీనములో లేవు. అదే విధముగా, అర్జీదారు-1, ప్రతివాదికి చెందిన అన్ని వస్తువులు ఇచ్చి వేసియున్నది.

5. భవిష్యత్తులో, ప్రతివాది లేక అతని కుటుంబసభ్యులపై, స్థిరాస్థి లేక చరాస్థిలపై, ఎటువంటి పోషణ లేక శ్వాశత భరణములను కోరనని, మొదటి అర్జీదారు ఇందుమూలముగా అంగీకరించెను. పైన చెప్పబడిన ఇంటి స్థలములు మొత్తము, అర్జీదారు-1 యొక్క పూర్తి మరియు అంతిమ పరిష్కారము మరియు శ్వాశత భరణముగా బదిలీ చేయబడినవి.

6. ఒకరికొకరు సహకరించుకొనుటకు మొదటి అర్జీదారు మరియు ప్రతివాది ఇందు మూలముగా అంగీకరించియున్నారు, మరియు రాజీ నిబంధనల పై ఒకరిపై ఒకరు ప్రభావము చూపు ఏ విధమైన అవరోధములు సృష్టించరాదు.

7. ప్రస్తుత రాజీ దృష్ట్యా ఒకరిపై ఇంకొకరు చేసియున్న వ్యతిరేక ఆరోపణలను,ఉపసంహరించుకున్నట్లు భావించుచూ, ఇరు కక్షిదారులు ఇందు మూలముగా ప్రకటించియున్నారు.

8. ఒకరి దైనందిన వ్యవహారములో ఇంకొకరు కలుగ చేసుకోనరని మరియు పెద్దల సలహా ప్రకారం శాంతి పూర్వకమైన భవష్యత్ జీవితం కొరకు, మరియు ఇరువురు రాబోవు కాలములో

ఒకరికొకరు అలజడి సృష్టించు కొనకుండా, కలసిన అవగాహనతో స్వతంత్ర జీవనం సాగిస్తామని, మొదటి అర్జీదారు మరియు ప్రతివాది అంగీకరించినారు.

9. తదుపరి, ముందు కాలంలో, ఫోటోలు,/విడియోలు/వంటి ఇరు కక్షిదారులకు చెందిన వాటిని ఎటువంటివి బయట పెట్టుట గాని వైరల్ చేయుట గాని పాల్పడమని మొదటి అర్జీదారు మరియు ప్రతివాది అంగీకరించి మరియు భాధ్యత వహించినారు.ఆ విధంగా చేసినట్లయితే న్యాయస్థానములో భాదితుడు, ఎదిరి కక్షిదారునిపై నేర సంబంధిత చర్యలు తీసుకొనవచ్చును.

10. వ్యక్తిగత వస్తువులు, సామాన్లు, బట్టలు, ఆభరణములు మరియు బంగారము మొదలగు వాటికి చెందిన, ఒకరిపై ఒకరికి ఎటువంటి ఏ ఇతర హక్కు కొరకు వాదనలు లేవని, ఇరు కక్షిదారులు ఇందు మూలముగా ధృడపర్చినారు.

చట్టములోని సెక్షన్ 13-బి క్రింద నిర్ధేశించిన చట్టప్రకార ఆరు నెలల కాలము సడలింపు కొరకు కక్షిదారులు ఐ.ఏ.నెం.1/2020ని కూడా కక్షిదారులు దాఖలు చేసియున్నారు. చట్టములోని సెక్షన్ 13-బి క్రింద ఐ.ఎ.నెం. 3/2020 దరఖాస్తు ద్వారా కూడా పరస్పర అంగీకారము ఆధారముగా విడాకులు, కూడా వారు కోరియున్నారు.

సంవత్సరములుగా కక్షిదారులు వారి దారులు వేరైనాయను వాస్తవము ఫరిగణించుచూ, వారి మధ్య తిరిగి కలుసుకొను అవకాశము లేదను వాస్తవమును పరిగణించుచూ, చట్టబద్ధమైన ఆరు నెలల కాలాన్ని ఇందుమూలంగా సడలించినాము.

పైన చెప్పబడినట్లుగా, కక్షిదారులు రాజీ పడినారను వాస్తవము పరిగణించుచూ, చట్టములోని సెక్షన్ 13-బి క్రింద పరస్పర అంగీకారము వలన విడాకులను అంగీకరించి వాస్తవమును పరిగణించుచూ, తేది. 15-08-2013 జరుపబడిన వారి వివాహము ఇందు మూలముగా రద్దు చేయబడినది.

ఆ ప్రకారముగా, ఐ.ఏ.నెం.1,2 మరియు3/2020లు అనుమతించబడినవి,మరియు అప్పీలు పరిష్కరించబడినది.

కొనసాగింపుగా, పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏవైనా ఉంటే ముగించబడతాయి.

పైన చెప్పబడిన రాజీషరతులపై, రిజిస్ట్రీ డిక్రీ రూపొందించవలెనని ఆదేశించినారు.

(రాఘవేంద్ర సింగ్ చౌహాన్ ప్రధాన న్యాయమూర్తి)

(ఎ.అభిషేక్ రెడ్డి, న్యాయమూర్తి)

తేదీ: 09.01.2020